జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 16 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 7


## గిరిజన దర్బార్ లో సమస్యల పరిష్కారానికి ఐటిడిఏ కట్టుబాటు



**భద్రాచలం, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో జరిగిన గిరిజన దర్బార్ లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, ఉద్యోగాల కోసం గిరిజనులు దరఖాస్తులు సమర్పించకూడదని, స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాలనుకునే అర్హులైన గిరిజనులు మాత్రమే అర్జీలు సమర్పించాలని సూచించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో

మిగతా 2 లో...



## అంతర్ పంటల సాగుతో...
# రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఎస్) కింద చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య, కనితి రాధా, కనితి పొట్టమ్మల పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి, గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం మొగరాల గొప్ప గ్రామంలో రైతు కీసర సుజాత వెదురు సాగు మొక్కను నాటారు, .అనంతరం కుంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను, గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ , "ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలు వేసేందుకు ప్రయత్నించాలన్నారు, అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చని ఆయిల్ పామ్ తోటల్లో

మిగతా 2 లో...




## నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులు కృషి చేయాలి

- డయల్ 100కు త్వరితగతిన స్పందించాలి
- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సోమవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స

మిగతా 2 లో...

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** ప్రజలకు కావాల్సిన వైద్యం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో రూ.4.29 కోట్ల ఎస్ సి పి, ఎన్ఆర్ఈజిఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సావాల సభల్లో కూనంనేని మాట్లాడుతు..పల్లె రహదారులు, గ్రామాల అనుసంధాన రహదారులు, ప్రధాన రహదారుల నిర్మాణంపై

మిగతా 2 లో...

## ఆకస్మిక తనిఖీలు...
# అధికారుల నిర్లక్ష్యమా? ప్రభుత్వ నిర్లక్ష్యమా?....



2 లో...

- జీతాల్లేక వంట సిబ్బంది సమ్మె
- ఎమ్మెల్యే పాయం ఆకస్మిక హాస్టల్ తనిఖీ – వంట సిబ్బందిపై ఆగ్రహం
- ప్రభుత్వం అధికారంలో ఉండి కార్మికులకు జీతాలు ఇవ్వకుండా హాస్టల్ తనిఖీపై అంతర్యం ఏమిటో???.
- వంట సిబ్బంది లేరన్న కారణంతో వార్డెన్, ప్రిన్సిపాల్ వంటలో నిమగ్నం

## అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి...)



మునగ, బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుందన్నారు, వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుంది అని అన్నారు. రైతు వేసే ప్రతి పంట కేవలం ఒక కుటుంబానికే కాకుండా గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు, రైతు పండించే వెదురును బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చని, దీని ద్వారా స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు అని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ మూక మామిడి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క , రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ లో సమస్యల పరిష్కారానికి ఐటిడిఏ కట్టుబాటు



(మొదటి పేజీ తరువాయి...)

జరిగిన ఈ దర్బార్ లో గిరిజన గ్రామాల నుండి వచ్చిన అనేక మంది తమ సమస్యలను ప్రాజెక్టు అధికారికి తెలియజేశారు. సమర్పించిన అర్జీలలో అధిక శాతం పోడు భూముల పట్టాలు, భూమి సంబంధిత వివాదాలు, పేర్ల మార్పులు, చేపల సొసైటీ ఏర్పాటు, స్వయం ఉపాధి శిక్షణలు, వ్యవసాయానికి అవసరమైన కరెంటు, బోర్లు, మోటార్లు, గిరిజన గ్రామాల్లో సౌర జలవిద్యుత్ సౌకర్యం, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఆర్థిక సహాయం, ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం ఉద్యోగభృతి, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో సీట్లు వంటి అంశాలపై ఉండాయని రాహుల్ వెల్లడించారు. చర్ల మండలం మొగళ్ళపల్లి గ్రామానికి చెందిన సులోచన, మహిళలు కొత్త ఇసుక సొసైటీ ఏర్పాటు, ములకలపల్లి మండలానికి చెందిన రమేష్ సోలార్ కనెక్షన్, అశ్వరావుపేట మండలానికి చెందిన రాజేశ్వరి భూమి సమస్యల పరిష్కారం, బయ్యారం మండలానికి చెందిన భూక్య రమేష్ గ్రామంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, సకినాల వారి పల్లె గ్రామానికి చెందిన సాయి బద్రు కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇల్లందు మండలం రాజీవ్ నగర్ గ్రామస్థులు కాలనీలో మౌలిక వసతులు, ఎంకూరు మండలంలోని మునియా తండా గ్రామానికి చెందిన వీరన్న పోడు పట్టాలు, దమ్మపేట మండలానికి చెందిన శ్రీనివాస్ గురుకులం కళాశాలలో సీటు కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఆయన వివరించారు. గిరిజనులు సమర్పించిన ప్రతి అర్జీని ఆన్లైన్ లో పొందుపరిచి, విడతల వారీగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ సత్యానందం, ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్.ఓ భాస్కరన్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, హార్టికల్చర్ అధికారి ఉదయ్ కుమార్, పివిటిజి అధికారి రాజారావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆది నారాయణ, జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, డిటి ఆర్ వైఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎన్టీఆర్ డిటీ నాగేశ్వరరావు, హెచ్ ఈఓ లింగా నాయక్ తో పాటు వివిధ విభాగాల అధికారులు మోహన్, చలపతి, ముత్తయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు...

# అధికారుల నిర్లక్ష్యమా? ప్రభుత్వ నిర్లక్ష్యమా?..

**పినపాక, సెప్టెంబర్15 (ప్రజాజ్యోతి):** పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల హాస్టల్ లో నెలల తరబడి జీతాలు అందని వంట సిబ్బంది, అవుట్సోర్సింగ్ వర్కర్లు ఈరోజుతో నేటికీ ఆరు రోజులు సమ్మెలో ఉన్నారు. దీంతో విద్యార్థులకు భోజనం అందకపోవడంతో తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ఈ పరిణామాల మధ్య, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీకి హాస్టల్ కి వచ్చారు. విద్యార్థులకు భోజనం సమయానికి అందకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, సిబ్బందికి జీతాలు చెల్లించకుండా వుండి, తరువాత వారిపై మండిపడడం ఏమిటని ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జీతాల్లేక సమ్మె బాట ప్రభుత్వమే బాధ్యత వహించాలి. డైలీవేజ్, అవుట్సోర్సింగ్ వంట సిబ్బందికి 7–8 నెలలుగా జీతాలు చెల్లించలేదు. మెస్ బిల్లులు గత సంవత్సరం నుంచే పెండింగ్ లో ఉన్నాయని సమాచారం. దాంతో కుటుంబ పోషణ కష్టంగా మారిన సిబ్బంది చివరకు సమ్మెకు దిగారు. అయినా కూడా వారి సమస్యలు తెలుసుకోకుండా, అధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా ఎమ్మెల్యే వ్యవహరించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### వంట నిమిగ్నమైన వార్డెన్, ప్రిన్సిపాల్

వంట సిబ్బంది లేకపోవడంతో హాస్టల్ వార్డెన్, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ స్వయంగా వంటలో నిమగ్నమవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకు తినడానికి భోజనం అందించాలన్న దృక్పథంతో ఈ ఇద్దరూ వంటగదిలోకి దిగిపోవడం ప్రజలలో మిశ్రమ స్పందనకు దారితీసింది.<వీరిని విద్యా పరిరక్షణకు నియమించిన అధికారులు, పిల్లలకు తిండి పెట్టేందుకు స్వయంగా వంట చేయాల్సిన పరిస్థితి రావడం దారుణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇది వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొంటున్నారు.

### "వాళ్ల ఆకలి తీర్చకపోతే... పిల్లల ఆకలి తీర్చగలమా?"

సామాజిక కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తూ, "వంట సిబ్బంది ఆకలి తీర్చకుండానే వారికి తిండి వండమనడం ఎంత వరకు న్యాయం?", "పిల్లల ఆకలిని తీర్చాలంటే ముందు వంటవాళ్లను గౌరవించాలి" అంటూ ప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు.

### ఎమ్మెల్యే స్పందన సరైన దిశలో పోతుందా?

స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్య పరిష్కారానికి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాల్సింది పోయి, బాధితులపై మండిపడడం తగదని అంటున్నారు. విద్యార్థుల ఆకలిని రాజకీయ విమర్శల కింద కాకుండా సాధారణ మానవీయ బాధ్యతగా చూడాలని వారు సూచిస్తున్నారు

### తక్షణ స్పందన అవసరం

ప్రస్తుతం హాస్టల్ పరిస్థితి గందరగోళంగా ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులు, వేతనాలు విడుదల చేయక పోతే, పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది. ఇది ఎప్పటికీ బాధితులపై మోపదగిన సమస్య కాదు సమస్యను అర్థం చేసుకుని శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కూనంనేని

(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. రహదారుల సౌకర్యం మెరుగు పడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రతి గ్రామం, పంచాయతి కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతి కార్యాలయాలు, కమ్యూనిస్టుయి హాళ్లు, ప్రభుత్వ సేవాకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతోందన్నారు. శంకుస్థాపనలు జరిగిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పదికాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు జరగాలని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, పనులను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలుసైతం పనులపై ద్రుష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్, బోల లక్ష్మారెడ్డి, కొలకాని వెంకటేశ్వర్లు, ఎల్లావుల ఉపేందర్, బైకానీ కృష్ణ, అధికారులు అంకుబాబు, లంకపల్లి కిరణ్, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘు రామయ్య, వెంకటస్వామి, అమ్మసాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# భారతదేశం గర్వించే ఇంజనీర్ మోక్షగుండం





**కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 15:** భారతదేశం గర్వించే ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి హెడ్ఆఫీస్ ఎదుట ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ (పీ అండ్ పీ) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "భారత ఇంజనీరింగ్ ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు విశ్వేశ్వరయ్య. ఆయన పుట్టినరోజును ఇంజనీర్స్ డేగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు. విద్యార్థులంతా ఇంజనీరింగ్‌లో కొత్త ఆవిష్కరణలు, విలువలతో కూడిన ప్రాజెక్టుల నిర్మాణం వైపు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విశ్వేశ్వరయ్య స్ఫూర్తితోనే ఈ నాడు దేశంలో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల పునాదులు వేశామని గుర్తుచేశారు. ప్రతి ఏడాది ప్రత్యేక థీమ్‌తో జరుపుకునే ఇంజనీర్స్ డే సందర్భంలో ఇంజనీర్లు నూతన సాంకేతికతలను సద్వినియోగం చేసుకుంటూ, నాణ్యమైన పనితనం ప్రదర్శించి భావితరాలకు మచ్చుకైనా నిలిచే ప్రాజెక్టులు అందించాలన్నారు. ఈ కార్యక్రమం సివిల్ విభాగం ఆధ్వర్యంలో జీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి. లక్ష్మిపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి. రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితాంబర రావు, జీఎం(పి&పి) కే. సాయి బాబు, జీఎం(సేఫ్టీ) సి.హెచ్. శ్రీనివాస్, జీఎం(హెచ్ఆర్డి) టి. వెంకట రామి రెడ్డి, జీఎం(సిఎంసి) బి. శ్రీనివాస రావు, జీఎం(పర్సనల్ వెల్ఫేర్ & సిఎస్ఆర్) జి.వి. కిరణ్ కుమార్, జీఎం(ఈఈ సెల్) ఏ.జే. మురళీధర రావు, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ ఎస్. వెంకటా చారి, జీఎం(ఈ&ఎం) ఎస్.వి. రామ మూర్తి, జీఎం(ఆర్&డి) ఎం. కనకయ్య, ఏజిఎం(సివిల్) రామ కృష్ణ, డిజిఎం(సివిల్) జి. సూర్యనారాయణతో పాటు ఇతర జీఎంలు, ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నుముక – రైతులను ఆదుకోవాలి: కనకేష్ పటేల్

- రైతుల బాధ చూసి చలించి, భోజన వసతిని ఏర్పాటు
- కాంగ్రెస్ వైఫల్యం వల్లే రైతులు మళ్లీ క్యూలైన్లలో, యూరియా కష్టాల్లో రైతులు.





**పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి):** పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం దూర ప్రాంతాల నుండి ఉదయం తొందరగా వచ్చి రాత్రి వరకు క్యూలైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ భోజన వసతిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రైతే దేశానికి వెన్నుముక, రైతు ఆరుగాలం కష్టపడితేనే మన నోటికి అన్నం వస్తుంది. రైతు వ్యవసాయం ఆపేస్తే ప్రజలు ఆకలి కేకలతో అలమటించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ రైతుల కష్టాలను గుర్తించి వారికి తోడ్పాటు అందించాలి" అని పిలుపునిచ్చారు.కనకేష్ పటేల్ మాట్లాడుతూ, గత 45 రోజులుగా రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు తనను కలచివేశాయని,అందుకే వారికి భోజన సదుపాయం కల్పించామని తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగా,అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు,వద్దిరాజు రవిచంద్ర చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ఈ ప్రయత్నం చేశానని తెలిపారు.అలాగే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ "2014 నుండి 2023 వరకు కేసీఆర్ పాలనలో రైతులకు ఎరువుల సమస్య రాకుండా అడిగినంత యూరియాను అందించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 21 నెలల్లోనే రైతులను మళ్లీ క్యూ లైన్లలో నిలబడే పరిస్థితికి నెట్టివేసింది. యూరియా సమస్యను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగిపోవాలి" అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్,కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్,అడపా సత్యనారాయణ,తోట లోహిత్ సాయి,పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్,గోవాడ గుణ చరిత్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి,బర్ల క్రాంతి,కొమ్మాలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్,తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై అక్రమ కేసులు.. ప్రశ్నించే గొంతును నొక్కటమే

- ఖమ్మంలో విలేకరులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి
- టియుడబ్ల్యూజే(టీజేఎఫ్)హెచ్ 143 ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి
- జిల్లా కలెక్టర్ , ఎస్పీకి వినతి పత్రం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):** టియుడబ్ల్యూజే (టీజేఎఫ్ )హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కమిటీ సూచన మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం వద్ద ఖమ్మంలో విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇటీవల ఖమ్మం జిల్లా కొనిజర్ల వద్ద యూరియా దొరకక రైతులు పడుతున్న ఇబ్బందులపై లైవ్ కవరేజ్ చేస్తూ రైతుల అభిప్రాయాలు తీసుకుంటుండగా మఫ్టీలో ఉన్న పోలీసు మీరు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వాగ్దానం దిగగా అక్కడ స్వల్ప వివాదం జరిగింది. దాంతో పోలీస్ స్టేషన్ దాకా పరిస్థితి వెళ్లి అక్కడ సద్దుమణిగింది. అనంతరం రెండో రోజుల తర్వాత టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై కేసులను పెట్టారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు విలేకరులు వినతి పత్రాన్ని అందించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఐజేయు జునుమాల రమేష్, ఫెడరేషన్ డివి , బిఆర్ఎస్ రాష్ట్ర వనమా రాఘవేంద్రరావు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వర రావు, సమ్మయ్య గౌడ్ తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..విలేకరులపై అక్రమ కేసులను పెట్టడం ప్రశ్నించే గొంతుకను నొక్కటమే అని, ఎవరికైనా సమస్య వస్తే విలేకరుల దగ్గరకు వస్తారు, కానీ ఎప్పుడూ లేనివిధంగా వారి పైనే అక్రమ కేసులు బనాయించే పరిస్థితి ఏర్పడిందని, రాజ్యాంగంలో నాలుగో స్తంభమైన విలేకరులు వాళ్ల సమస్య కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలపాల్సిన దుస్థితి ఏర్పడది అని అన్నారు. ఈ అక్రమ కేసులను ఎత్తి వెయ్యకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కృష్ణ గోవింద్, ప్రభాకర్ రెడ్డి, రవి, సీమకుర్తి రామకృష్ణ, నరేష్, రవీంద్ర, ఆవుల కోటేష్, ప్రవీణ్, ఈశ్వర్, రాము, రాజ్ కుమార్ తాండ్ర, రాందాస్ నాయక్, దుర్గ,సురేష్, కవటం శ్రీనివాస్, చంద్ర శేఖర్, కొట్టి నవీన్,వీరు నాయక్, క్రాంతి, శ్యామ్, సతీష్, వినోద్, ఇల్లెందు పాత్రికేయులు రాధా కృష్ణ, పాల్వంచ నాయకులు ఆర్ సంజీవ్ కుమార్, తోట రామకృష్ణ, తోట శ్రీనివాస రావు,అల్లాడ రమేష్, సయ్యద్ నజీర్, ఫణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చదువు తోనే జీవితంలో అన్నీ సాధించగలం

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.




**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** చదువుతోనే జీవితంలో అన్ని సాధించు కోగలమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రాంగణంలో ఐటీసీ సంస్థ సహకారంతో నిర్మించబడిన గర్ల్స్ టాయిలెట్స్, బాయ్స్ టాయిలెట్స్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని సూచించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధి కోసం ఐటీడీఏ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఐటీసీ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో తమ సంస్థ ముందుంటుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఐటీసీ వారు ముందుకు వచ్చి టాయిలెట్స్ నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో సహకరించిన డీజీఎం డి. చంగళ్ రావు, కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, పూర్వ విద్యార్థుల సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర హస్తం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకం సాధ్యమే కాదు



**పినపాక , సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి ):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతోందని మండల బీజేపీ అధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్ బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు . ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కేంద్ర బీజేపీ హస్తం లేకుండా ఇళ్ల నిర్మాణం అసాధ్యమని, కేంద్రం ద్వారా ఇందిరమ్మ పథకం కింద రూ.1,70,000, అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం (ఎమ్ జి ఎన్ ఆర్ ఇ జీ యస్) ద్వారా రూ.80,000 లబ్ధిదారులకు అందుతోందని వివరించారు. అయినప్పటికీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల సబ్సిడీ తమవల్లనే వస్తోందని చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని మండిపడ్డారు. ప్రజల అమాయకత్వాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ఇక, ఆరు గ్యారంటీల్లో చాలా వాగ్దానాలు నెరవేరలేదని, ముఖ్యంగా రైతులకు సంబంధించిన పథకాలు అమలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూరియా కొరత సమస్యను ఇప్పటికీ ప్రభుత్వం పరిష్కరించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే సమయంలో, రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ రోజురోజు కీ పెరుగుతోందని, రాబోయే అధిక స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ప్రభా వం గెలుపు దిశగా ఉందని స్పష్టంగా కనిపిస్తుందని శివప్రసాద్ గారు పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా బీజేపీకి ప్రజల మద్దతు బలపడుతుండగా, రానున్న రోజుల్లో బీజేపీ శాసించే రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## కార్మికుడు మృతి చెందడం బాధాకరం ఎంపీడీవో తాళ్లూరి రవి

- కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు గ్రామపంచాయతీలో కొంతకాలం నుండి పంచాయతీ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కంచ పోగు వెంకటి గ్రామపంచాయతీ కార్మికుడి అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎంపీడీవో తాళ్లూరి రవి వెంకటి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు కార్యక్రమంలో ఎంపీఓ. తులసి రామ్. మాట్లాడుతూ ప్రభుత్వ నుండి అర్హుడై ఉంటే వచ్చేటటువంటి ఆర్థిక సహాయాన్ని ఖచ్చితంగా మీ కుటుంబానికి అందిస్తామని వారు భరోసా ఇచ్చారు.

## బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షునిగా ఎల్లయ్య





**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి:** ఇల్లందు ఏరియా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ( ఐఎన్టియుసి అనుబంధ) అధ్యక్షునిగా పట్టణానికి చెందిన శివరాత్రి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వేమూరి రామన్న, ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకటనారాయణ, బెల్లంకొండ రవి, ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల శ్రీను, సహాయ కార్యదర్శులుగా తురక శ్రీను, తాళ్లపల్లి సదానందం, అహ్మద్, ప్రచార కార్యదర్శులుగా తుంగపల్లి మహేష్, రక్షణ కుమార్, కోశాధికారిగా కొక్కు వెంకటస్వామి తోపాటు మరో 9 మందిని కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సభ్యులకు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడుగు సాంబమూర్తి లకు ధన్యవాదాలు తెలిపారు.

## భద్రాచలంలో ఐటీసీ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే





**భద్రాచలం, సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి :**ఐటీసీ చేపడుతున్న సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. భద్రాచలం అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐటీసీ ఆధ్వర్యంలో రూ.44 లక్షల వ్యయంతో బాలురు, బాలికలకు విడివిడిగా ఆధునిక టాయిలెట్లు నిర్మాణం చేపట్టగా, సోమవారం లాంచనంగా ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్, ఐటీసీ పీఎస్పీడీ జనరల్ మేనేజర్ పి.శ్యామ్ కిరణ్, ఐటీసీ డిజిఎం చెంగల్ రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతూ, విద్యా అభివృద్ధి దిశగా ఐటీసీ అందిస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జాన్ మిల్టన్, ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డా.వి.కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## పాస్ పోర్టు చర్చి ఇచ్చిన వారికి పారితోషకం

**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** పట్టణంలోని నెంబర్ 2 బస్తీకి చెందిన మహమ్మద్ సుల్తాన్ పాస్ పోర్టు ఆగస్ట్ 18న గోవింద్ సెంటర్ లో జిరాక్స్ తీసే క్రమంలో పోయిందని, పాస్ పోర్టు దొరికిన వారు తెచ్చి ఇస్తే వారికి తగిన పారితోషకం ఇస్తానని తెలిపారు. మహమ్మద్ సుల్తాన్ గతంలో పాల్వంచలో ఉండే వాడినని, ఆ పాస్ పోర్టులో అడ్రస్ పాల్వంచేది ఉంటుందని, కానీ ప్రస్తుతానికి తాను ఇల్లందులో ఉంటున్నట్టు తెలిపారు. పాస్ పోర్టు దొరికిన వారు 9515450686 నెంబర్ కు కాల్ చేసి చర్చి ఇవ్వాలని కోరారు.

# విద్యార్థి దశ నుండే విత్తనాల సేకరణ ద్వారా పర్యావరణం పై అవగాహన పెరుగుతుంది

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 15, ప్రజా జ్యోతి**

విద్యార్థి దశ నుండే విత్తనాల సేకరణ కార్యక్రమం ద్వారా పర్యావరణంపై అవగాహన పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీ ఎస్) విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకై చేపట్టిన సీడ్ బ్యాంక్ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని సాధించడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులు సేకరించిన విత్తనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాల సేకరణ అనేది కేవలం ఒక పోటీ మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణకు పునాది అని, విత్తనాలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వం అందించగలుగుతాం అని అన్నారు. ప్రతి విత్తనం ఒక జీవనాధారం అని, ఔషధ విలువలు, ఆహార భద్రత, జీవవైవిధ్యాన్ని కాపాడుతుందన్నారు, జిల్లా వ్యాప్తంగా సీడ్ కలెక్షన్‌లో భాగంగా అత్యధికంగా 362 రకాల విత్తనాలు, 440 కిలోల విత్తనాలను సేకరించినందుకు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది చూపిన నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు, ఈ సందర్శన సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోనే ఒక నర్సరీని ఏర్పాటు చేసి, వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో సీడ్ గిఫ్ట్ బాక్స్‌ను ఏర్పాటు చేసి, సమాజంలో విత్తనాల మార్పిడి, పంపిణీకి అందుబాటులో ఉంచాలని సూచించారు.జిల్లా స్థాయి సీడ్ బ్యాంక్ పోటీల్లో విజయం సాధించిన ఈ పాఠశాలకు ఇవ్వబోయే రూ.50,000/–నగదు బహుమతితో పాటు, అదనంగా జిల్లా స్థాయి నిధులు కేటాయించి విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సీడ్ బ్యాంక్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం కాపాడటం, భవిష్యత్ తరాలకు పచ్చని వారసత్వం అందించడం లక్ష్యమని కలెక్టర్ అన్నారు, ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంఈఓ వీరాస్వామి, ప్రధానోపాధ్యాయురాలు విమల , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

- **ఆరు అర్జీలు స్వీకరణ.**
- **నామ మాత్రంగా అధికారుల హాజరు.**




**పినపాక,సెప్టెంబర్ 15(ప్రజాజ్యోతి):**పినపాక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధరకాల ప్రజాసమస్యలపై వినతులు తెలుసుకొని వాటి పరిష్కారానికై సోమవారం నాడు తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండలంలోని 71 గ్రామాలనుండి 6 అర్జీలు మాత్రమే రావడం విశేషం. వీటిలో ఇందిరమ్మ ఇళ్ళు, గృహజ్యోతి, పారిశుధ్య పనులు,పాఠశాల ప్రహరీ లకు సంబంధించిన వినతులు అందినట్లు తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. అర్జీలను ఆన్లైన్ లో నమోదుచేసి సంబంధిత శాఖలకు పంపనున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ››› తూతూ మంత్రంగా అధికారుల హాజరు

ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి మండలపరిషత్, వ్యవసాయ శాఖ, వైద్య, ఎన్ఆర్ఈజీఎస్, ఆర్ అండ్ బి మరియు మిషన్ భగీరథ అధికారులు మాత్రమే హాజరైనారు. మిగతా శాఖల అధికారుల జాడ కానరాలేదు. వచ్చిన అధికారులు కూడా పూర్తి స్థాయిలో సమయం కేటాయించలేదు. కొంతమందికారులు మొహాలు మాత్రమే చూపెట్టదలచారు. ప్రజావాణి కార్యక్రమం ఆకాంక్షను నెరవేరదలచినవారైతే అన్ని శాఖల సమన్వయంతో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తే కార్యక్రమం పట్ల ప్రజల్లో ఆసక్తితో పాటుగా నమ్మకం కలుగుతుందనేది అని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

## దివ్యాంగుడికి ఆర్థిక భరోసా





**చర్ల, సెప్టెంబర్ 15:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో సోమవారం తేగడ గ్రామంలో ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో యువ న్యాయవాది పరిటాల సంతోష్ సహకారంతో దివ్యాంగుడికి ఆర్థిక భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డబ్బు సంపాదించటం కోసం ఉరుకులు పరుగులు తీస్తున్న తరుణంలో యువ న్యాయవాది మాత్రం ప్రజాసేవ చేస్తూ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్నాడు అని అతనే కాకుండా తన తోటి న్యాయవాదులను కూడా ప్రజాసేవలో పాలు పంచుకునేలా ప్రోత్సహిస్తూ ఉన్నారని అన్నారు . వివరాల్లోకి వెళ్తే తేగడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు మద్ది మనోజ్ కుమార్ రెడ్డి ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించాలని స్థానిక స్వచ్ఛంద సంస్థ ఐశ్వర్య మహిళా శక్తి అసోసియేషన్ తోడ్పాడుతో ఆ దివ్యాంగుడి కుటుంబానికి శాశ్వత పరిష్కారానికై కిరాణా దుకాణం, వస్త్ర వ్యాపారం చేసుకునేందుకు యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ ఆర్థిక సాయం అందించి మంచి మనసును చాటుకున్నారు . ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి వి రమణ మాట్లాడు తూ అతి పిన్న వయసులోనే ప్రజాసేవ చేస్తున్న యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సేవలు అభినందనీయం అని నిరుపేద కుటుంబాలకు సేవ చేయాలని అన్న ఆలోచన రావడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు .పరిటాల సంతోష్ కుమార్ చేసిన ఈ ఆర్థిక సాయంకు పలువురు అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చర్ల మండల ఏంఈఓ వెంకటరమణ , తేగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హర్షిని, మాజీ సర్పంచ్ అలవాల పార్వతి, పాకలపాటి సత్యనారాయణ రాజు, మద్ది లక్ష్మీనరసింహారెడ్డి ,పొన్నపు సంతోష్ బోర పెద్దిరెడ్డి, లిఖిత, ఐశ్వర్య మహిళా శక్తి సభ్యులు, గ్రామస్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ కు సిద్ధంగా ఉండాలి: సీఈఓ సుదర్శన్ రెడ్డి




**భద్రాచలం ,15 సెప్టెంబర్, ప్రజాజ్యోతి :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపునకు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ నిర్వహించామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పాల్గొన్నారు.

## భద్రాచలం ఆలయ ఈవోకు పిఓ శుభాకాంక్షలు



**భద్రాచలం, సెప్టెంబర్ 15,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రావు సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో పిఓ బి. రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పిఓ తన ఛాంబర్లో ఈవోను ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈవో దామోదర్ రావు సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తూ భక్తుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా దర్శనం పొందేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని పిఓ సూచించారు. వసతి, త్రాగునీరు, పార్కింగ్, రవాణా వంటి ప్రాథమిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.ఈవో దామోదర్ రావు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని, భక్తులకు మరింత సౌకర్యాలు అందించేందుకు విభాగాల సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. పండుగల సమయంలో ప్రత్యేక ఏర్పాట్లకు ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశా రు.పిఓ రాహుల్ మాట్లాడుతూ, భద్రాచలం ఆలయం రాష్ట్రానికి గర్వకారణమ ని, భక్తుల సౌకర్యం కోసం ఐటిడిఏ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

## స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ పంపిణి



**ఇల్లందు, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గానూ సోమవారం జియం కార్యాలయంలో జియం కృష్ణయ్య స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో పాల్గొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని సూచించారు. ఉత్పత్తిలో కూడా టీం స్పిరిట్ తో పనిచేయాలని, కోల్ ఇండియాలో ప్రతిభ కనపరిచిన ఇల్లందు ఏరియా క్రీడాకారులను అభినందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారులు స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ సకాలంలో అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ యస్ఓటూ జియం జాకీర్ హు సేన్, ఏజియం (ఐఇడి) యం.గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (యఫ్ అండ్ ఎ) మధు బాబు, ఏరియా స్టోర్ నాగేశ్వర్ రావు, ఏరియా పుర్చేజ్ అధికారి దిలీప్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, ఏరియా క్రీడా సమన్వయ కర్తలు కలవల వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, కామరాజు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచాలి

- తాసిల్దార్ కార్యాలయం ముందు వీహెచ్పీఎస్ , ఎంఆర్పిఎస్ ధర్నా
- మండల తాసిల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేత



**చర్ల, సెప్టెంబర్ 15: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల ఎంఆర్పిఎస్, విహెచ్పిఎస్ నేతలు వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచాలని ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని చర్ల మండల వికలాంగుల అధ్యక్షుడు రేగళ్ల సుధాకర్, చర్ల మండలం ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు మచ్చ రాజా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/- చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పీ ఎస్ ) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏం ఆర్ పీ ఎస్ ) ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో ఈ ధర్నా నిర్వహించడం జరిగింది అని అన్నారు . అనంతరం చర్ల మండల తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందచేశారు . ఈ కార్యక్రమం లో చర్ల మండల వికలాంగుల అధ్యక్షుడు రేగళ్ల సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ రాజా, చెన్నం రామ్మూర్తి ,శివ ప్రసాద్, ఎడారి సత్యనారాయణ, దేవరపల్లి సత్యనారాయణ, అరుణ, కమల, నానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చర్ల, సెప్టెంబర్ 15: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82. సంఘ సభ్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు ,జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా అందరి అభిప్రాయాల మేరకు పాత కమిటీని రద్దు చేస్తూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .ఈ కమిటీలో మండల గౌరవ అధ్యక్షుడుగా సంగెపు భీమరాజు , గౌరవ సలహాదారులుగా తోటపల్లి శ్రీనివాసరావు , మండల అధ్యక్షులుగా తోటపల్లి రమణ, మండల ఉపాధ్యక్షులుగా కొండ్రు హరీష్ , ప్రధాన కార్యదర్శిగా సుంకరి రాజేష్, మండల ప్రచార కార్యదర్శిగా గోరింట్ల శ్రీనివాసరావులను అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది .చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు .

## అంగన్వాడి సెంటర్ కు కుర్చీలు,ఫ్యాన్ వితరణ

- జగదాంబ సేనసేవా సంస్థఆధ్వర్యంలో



**జూలూరుపాడు,సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని గుండ్లరేవు గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ కు జగదాంబ సేన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు రమేష్సోమవారం పిల్లలకు కుర్చీలు ఫ్యాన్ అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షురాలు మాత శ్రీ జానకమ్మ మాట్లాడుతూ సమాజంలో సమస్యల పట్ల జగదాంబ సేన స్పందిస్తుందని సాధువులకు ధూప దీప నైవేద్యాలకు సంబంధించి ఖర్చులు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం మహిళల సమస్యలు భూ సమస్యలపై కూడా సంస్థ స్పందిస్తుందని చెప్పారు, అయితే అంగన్వాడి సెంటర్ కుర్చీలు ఫ్యాన్ లేకపోవడంతో అందించామని అని చెప్పారు. కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్ గౌరవ సలహాదారులు మాతా శ్రీ డాక్టర్ జానకమ్మ. న్యాయవాది కుడికల ఆంజనేయులు. సంస్థ మహిళా అధ్యక్షురాలు కిషోరీ, సంపత్ సాదు దాసరి మాధవరావు ,కళ్లెం కోటేశ్వరరావు బొర్రా దుర్గ, అంగన్వాడి టీచర్ శారద స్కూలు ఉపాధ్యాయులు ఇందిరా , సునీత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రజావాణి – గ్రామాల దగ్గరే సమస్యల పరిష్కారం






**భద్రాచలం, 15 సెప్టెంబర్,ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర కేంద్రీకృత పాలనను బలోపేతం చేయడానికి మండలాల వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు భద్రాచలం డివిజన్‌లోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు.మండలాల వారీగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను వెల్లడిస్తూ, భద్రాచలం ఒకటి, దుమ్ముగూడెం ఐదు, చెర్ల ఏడు, బూర్గంపాడు ఐదు, అశ్వాపురం ఏడు, మణుగూరు 51, పినపాక ఆరు, కరకగూడెం మూడు దరఖాస్తులు స్వీకరించబడ్డాయని తెలిపారు. గ్రామాలకు దగ్గరగా సమస్యల పరిష్కార వేదికను తీసుకురావడం వల్ల ప్రజలు ఇకపై సబ్-డివిజన్ లేదా జిల్లా ప్రధాన కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఒకేచోట కూర్చొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, సాధ్యమైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరిస్తారని, వెంటనే పరిష్కరించలేని సమస్యలకు గడువు నిర్దేశించి తగిన చర్యలు తీసుకుంటారని వివరించారు. అవసరమైతే, సంబంధిత అంశాలను నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులకు పంపిస్తారని చెప్పారు.మండల స్థాయిలో లభించిన పరిష్కారంపై పౌరులు సంతృప్తి చెందకపోతే ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమం పౌరులకు సౌలభ్యాన్ని అందించడమే కాకుండా వారి ప్రయాణ సమయాన్ని, ఖర్చులను తగ్గించడంతో పాటు సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తుందని, ముఖ్యంగా వృద్ధులు మరియు దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు.

# స్ట్రక్చర్ మీటింగ్ బహిష్కరణపై ఆగ్రహం




కొత్తగూడెం (సింగరేణి), సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): సింగరేణి గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ఇటీవల బహిష్కరించిన స్ట్రక్చర్ మీటింగ్‌పై ఐఎన్టీయూసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేట్ ప్రధాన కార్యాలయంలోని ఐఎన్టీయూసీ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు మాట్లాడుతూ, "కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఎదురుచూస్తున్న వేళ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చిన్న చిన్న అపార్థాలతో మీటింగ్‌లను బహిష్కరించడం సరికాదు. స్ట్రక్చర్ మీటింగ్ అనేది సమస్యల పరిష్కార వేదిక. దీన్ని విస్మరించడం కార్మిక ప్ర యోజనాలకు విరుద్ధం" అని అన్నారు. కార్మికుల ప్రయోజనాలకన్నా ఇతర విభేదాలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని హితవుపలికారు. గుర్తింపు సంఘం బాధ్యతగా వ్యవహరించి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి, కార్మికుల హక్కులను సాధించడానికి ముందుండాలన్నారు. కార్మికులు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోకుండా ఏఐటీయూసీ తన స్వంత ప్రయోజనాలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇస్తుందని మండిపడ్డారు. ఐఎన్టీయూసీ ఎప్పటిలాగే కార్మిక ఉద్యమానికి కట్టుబడి పోరాడుతూనే ఉందని అయన స్పష్టం చేశారు. ప్రాతినిద సంఘంగా ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించిందని..బెల్లంపల్లి, జెకే, జికే ఒక్ లకు అనుమతులకు కృషి చేసిందని అన్నారు. సింగరేణి యాజమాన్యం జెయంఈటీలకు ఇచ్చిన విధంగా డిస్మిస్ అయిన సాధరన కార్మికుల విషయంలో కూడా అదే చొరవ చూపాలని అభిప్రాయపడ్డారు. ఇక గత పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత వల్ల కార్మికులకు ఏమాత్రం లాభం చేకూరలేదని ఆయన విమర్శించారు. ఆ కాలంలో కార్మికులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని, ఆమే చేసిన తప్పిదాల కారణంగా ఆ సంఘం ఎన్నికల్లో పోటీ చేయలేకపోయిందని తెలిపారు. ప్రస్తుతం కవిత హెచ్ఎంఎస్ సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా వచ్చి మళ్లీ కొత్త నాటకానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆమె వల్ల కార్మికులకు ఏ ప్రయోజనం ఉండదని, అంతేకాదు ఆమెను తిరస్కరించబడిన నాయకురాలిగానే చూడాలని త్యాగరాజు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంలో ప్రభుత్వం 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే రెండు మూడు రోజుల్లో ఈ విషయంపై నిర్ణయం వెలువడే అవకాశం ఉందని తెలిపారు . లాభాల వాటాపై ఇన్కమ్ టాక్స్ మినహాయింపులు ఇవ్వాలనే కబురు వస్తోందని, ఇది కార్మికులకు కొంత ఊరటనిస్తుందని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరి ఆల్బర్ట్, కార్పోరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, నాగభూషణం, సైమన్, జెల్లి కిరణ్, శ్రీనివాస్, కొమరయ్య, ఎస్ కే గౌస్, సీతారాం, నాగేశ్వర రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర మరువలేనిది ఘనంగా ఇంజనీరింగ్ డే



భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి : దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర మరువలేనిదని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటరావు అన్నారు. సోమవారం స్థానిక జీయర్ మఠంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంజనీరు తన సాంకేతిక పరిజ్ఞానం, కృషి, వినూత్న ఆలోచనలతో దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఈఈ సయ్యద్ అహ్మద్ ద్ జానీ, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ ఇంజనీర్ వి. హరీష్‌కుమార్, డిప్యూటీ ఈఈ శశి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏడీఈ టి. వేణు లను ఎమ్మెల్యే వెంకటరావు, లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, సభ్యులు కురిచేటి శ్రీనివాసరావు, జగదీష్, దేశప్ప, చావా లక్ష్మీనారాయణ, వై. సూర్యనారాయణ, వెంకట్ రెడ్డి, చారి, గాదె మాధవరెడ్డి, సోమశేఖర్, సిద్ధారెడ్డి, బి.వి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## డీఎస్పీ రెహమాన్‌కు ఎస్పీ ప్రశంస



కొత్తగూడెం, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో చక్కగా విధులు నిర్వహించిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రశంసించారు. న్యాయస్థానం నిర్వహించిన ఈ ప్రజా న్యాయ వేదిక సజావుగా జరిగేందుకు పోలీసులు చేసిన సమన్వయం కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా కేసుల విచారణకు వచ్చిన ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయడం, భద్రతా చర్యలను సమర్థంగా అమలు చేయడం వంటి విషయాల్లో డీఎస్పీ రెహమాన్ చూపిన చొరవను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. లోక్ అదాలత్‌లో పోలీసుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా పోలీసు విభాగంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. దీనికి గుర్తింపుగా డీఎస్పీ రెహమాన్‌కు ప్రశంస పత్రాన్ని అందజేశారు. స్థానిక వర్గాలు కూడా ఆయన పనితీరును ప్రశంసిస్తూ, ఇలాంటి అధికారులు ఉంటే ప్రజా సేవలు మరింత విశ్వసనీయంగా సాగుతాయని అభిప్రాయపడ్డాయి.

## హీరో షోరూం లో షార్ట్ సర్క్యూట్

- అగ్నిప్రమాదంలో ఆహుతైన ద్విచక్ర వాహనాలు,రూ. 20 లక్షలు ఆస్తి నష్టం.







పాల్వంచ (రూరల్), సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): పాల్వంచ పట్టణంలో సోమవారం తెల్లవారు జామున జరిగిన భారీ అగ్నిప్రమాదం స్థానికులను కలవరపరిచింది.అయ్యప్పగుడి సమీపంలోని రాజ్యలక్ష్మి మోటార్స్ హీరో షోరూంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి.ఆదివారం సెలవు కారణంగా షోరూం మూసి ఉండటంతో ఎవరూ లోపల లేరు.అయితే మంటలు వేగంగా వ్యాపించి షోరూం లోని పలు ద్విచక్ర వాహనాలు,సామాగ్రి దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.20 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

## సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే ఆధారం: ఎంసీడీఓ విజయభాస్కర్ రెడ్డి






పాల్వంచ (రూరల్), సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి): పాల్వంచ మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "మెరుగైన సమాజ నిర్మాణం జరగడానికి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందడుగు వేయడానికి ఉపాధ్యాయులే కీలకం" అని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాల్వంచ బొల్లూరుగూడెం ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 21 మందికి సోమవారం ఘన సన్మానం జరిగింది. ఎంసీడీఓ విజయభాస్కర్ రెడ్డి శాలువాలు కప్పి, మోమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవనీయమైనది. ఉత్తమ పౌరులను తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్నారు. అలాంటి ఉపాధ్యాయులను గుర్తించి ప్రతి సంవత్సరం సన్మానం చేయడం గర్వకారణం" అని పేర్కొన్నారు. *సన్మానిత ఉపాధ్యాయులు: జి. రత్నకుమారి, పి. కమలాకర్, వి. లక్ష్మి, బి. మాధవి, కె. కృష్ణమూర్తి, పి. అరుణ, బి. నాగ మహాలక్ష్మి, ఎస్. రామరావు, వి. ఉమా రాణి, ఎం. సందీప్, బి. అనురాధ, కె. సుధాకర్, బి. శ్రీనివాసరావు, యు. ప్రవీణ్ కుమార్, పి. లీలా మాధురి, టి. శ్రీనివాసరెడ్డి, ఎ. వాత్సల్య, కె. పద్మజ, ఎన్. రాము, ఎం.డి. షాజియా తబస్సుమ్, జె. రామ్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి శ్రీరామ్మూర్తి, మాధవరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రకాశ్ రావు, పద్మలత, కుమారి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుకై తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



జూలూరుపాడు, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం. మండల కేంద్రంలోచేయూత ఫెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మరియు ఎమ్మార్పీఎస్ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయ ముట్టడి జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు చెంగల గురునాథం ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000, వికలాంగులకు 4000 నుండి 6000 లకు ఫెన్షన్ లు పెంచుతామని మోసం చేసి ఈరోజు ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని సుమారుగా 22 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటు అన్నారు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుమారుగా 2 నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పై పెద్ద యుద్ధం జరుగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు, ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచకపోతే వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో VHPS నాయకులు బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, మరియు చేయూత పెన్షన్ దారులు మరియు సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివ కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు పోషన్ బి పడాయి శిక్షణ కార్యక్రమం

ములకలపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి: ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల మండల కేంద్రంలో ని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అంగన్వాడీ టీచర్లకు పోషన్ బి పడాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దమ్మపేట సిడిపిఓ హేమసత్య ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు మూడురోజుల పాటు పోషణ్ బి పడాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలల సంరక్షతి మరియు విద్యావ్యవస్థను మెరుగు పరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏసిడిపిఓ సీతరాములు, సూపర్వైజర్లు బి నాగమణి, సాంమ్రాజ్యం, జ్ఞానసుందేది మండలంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డిక్షనరీలు, బెంచీలు అందజేసిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సెప్టెంబరు 15, (ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ డిక్షనరీలు స్థానిక మాజీ ఉప సర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు,తమ తండ్రి జ్ఞాపకార్థంగా అందజేయగా, వాటిని ఎమ్మెల్యే జారే విద్యార్థుల చేతికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్రబాబును ఎమ్మెల్యే జారేశాలువా కప్పి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.తదుపరి కార్యక్రమంగా ప్రాథమిక పాఠశాలలో ఎ.సి.యఫ్ ఆది & ఫ్రెండ్స్ చేయూత ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కొత్త బెంచీలు అందజేశారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేందుకు వీలుగా ఈ ఫౌండేషన్ తరఫున అందించిన సహకారాన్ని ఎమ్మెల్యే జారే ప్రశంసించారు.ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కీసరి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు20% బోనస్ చెల్లించాలి

- భవన నిర్మాణ కార్మికుల లబ్ధిదారులకే నిధులు చెల్లించాలి.
- గ్రామపంచాయతీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి
- ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్



**టేకులపల్లి,సెప్టెంబర్15,ప్రజాజ్యోతి :** మండలం కేంద్రంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో బోడ మంచ ఆధ్వర్యంలో సోమవారం ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ సమావేశంలో నిర్వహించిన, కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు లాభాలలో 20% వాటా ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఎంతో ఉందని ఆయన అన్నారు గతంలో ఇచ్చిన 5000 స్థానంలో లాభాలలో ఇరవై శాతం బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని సంక్షేమ బోర్డు ద్వారా నిధులను భవన నిర్మాణ కార్మికులకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల లబ్ధిదారులకు చెల్లించే నిధులను అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు భవన నిర్మాణ కార్మికులకు వారి నిధులను వారికే కేటాయించని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. మండలంలోని అనేక గ్రామపంచాయతీలలో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. రాత్రిపూట పాములు,తేళ్లు ఇతర విషయ పురుగులు సంచారం ఎక్కువ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా ఉపాధ్యక్షులు మేకల వినోద్ మూడు బిచ్చు,కానుగుల వెంకన్న,మధు, బావుసింగ్, రామారావు, శ్రీను,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెయింటింగ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి - సిపిఐ పార్టీ డిమాండ్



**దమ్మపేట, సెప్టెంబర్ 15 ( ప్రజాజ్యోతి ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని అంబేద్కర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో 3వ మండల మహాసభను విజయ్ కృష్ణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సున్నం వినోద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకుడు, దమ్మపేట మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ, ఏఐటీయూసీ మండల నాయకుడు బత్తుల సాయి, మండల కార్యదర్శి బెజవాడ రాము పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకుడు సుంకిపాక ధర్మ మాట్లాడుతూ దమ్మపేట మండల వ్యాప్తంగా సుమారు 250 మందికి పైగా కార్మికులు హౌస్ పెయింటింగ్ వృత్తిని ఆశ్రయించి జీవనం సాగిస్తున్నారని, వీరిలో చాలా మంది బీద కుటుంబాలకు చెందినవారని అన్నారు. పెయింటింగ్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వాల నుండి సరైన ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వం తక్షణమే ఈ వర్గానికి అండగా నిలవాలని, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పూర్తి సబ్సిడీతో బ్యాంకు రుణాలు కల్పించాలని, కార్మికుల భద్రత కోసం ఉచిత ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.తరువాత యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించగా,అధ్యక్షుడిగా కుంజ రాజు, ఉపాధ్యక్షుడిగా కొలికపోగు రత్నరాజు ను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నడ్డి సత్యనారాయణ, కొలకపోగు భాస్కర్, భూక్య భాస్కర్, కోకిలం పాటి వెంకటేశ్వరరావు, సున్నం వినోద్, రాకేష్, శ్రీకాంత్, రాంబాబు, వీరస్వామి, కోటి రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వానమాలు నేర్పిన గురువు పువ్వాడ

- పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



**ములకలపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత,ఎర్ర జెండా ముద్దుబిడ్డ , శాసనసభ , శాసనమండలి మాజీ సభ్యులు సిపిఐ సీనియర్ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును సోమవారం అశ్వారావుపేట, బూర్గంపాడు మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఖమ్మంలో పువ్వాడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా తాటి మాట్లాడుతూ పువ్వాడ పిలుపు ఒక చైతన్యం,ఆయన మాట ఉద్యమ సమానం,ఆయన బాట అనుసరణీయం, ఎనిమిది పదుల వయసులోనూ సమాజ మార్పుకు నిరంతరం తనదైన మార్గంలో పనిచేస్తున్నారని అన్నారు. తన రాజకీయ గురువు పువ్వాడ నాగేశ్వరరావునే అని అన్నారు. 1981 సంవత్సరంలో వేలేరుపాడు మండలం తాట్కురుగుమ్మ సర్పంచిగా దగ్గర ఉండి గెలిపించారని తెలిపారు. ఆయన ప్రోత్సాహంతో ఈ రోజున రెండుసార్లు ఎమ్మెల్యేగా రాష్ట్ర ఎస్టి కమిటీ చైర్మన్ గా, ట్రైకార్ చైర్మన్ అవ్వగలిగానన్నారు. ఎన్టీ రామారావు నాదెండ్ల భాస్కర్, లక్ష్మీపార్వతి,లు రాజకీయ సంక్షోభంలో ఎన్టీఆర్ గారికి మద్దతుగా నిలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో తనదైన ముద్ర వేసుకున్నార మహా నేత పువ్వాడ అని ఆయన ప్రోత్సహం తోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు.

# ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళపై ఎక్సరే టెక్నీషియన్ లైంగిక దాడి?

- బాధితురాలి ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

**భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి:** భద్రాచలం బస్టాండ్ వెనుక ఉన్న ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో సోమవారం అమానుష సంఘటన చోటుచేసుకుంది. చికిత్స కోసం ఒడిశా రాష్ట్రం నుండి వచ్చిన ఒక మహిళ ఎక్సరే చేయించుకోవడానికి గదిలోకి వెళ్ళగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఎక్సరే టెక్నీషియన్ శివశంకర్ మద్యం మత్తులో ఆమెపై అసభ్యంగా ప్రవర్తించాడు. రోగిని రక్షించాల్సిన బాధ్యత గల ఆసుపత్రి సిబ్బంది ఇలాంటి ఘోర చర్యకు పాల్పడడం సమాజాన్ని కుదిపేసింది. భయంతో వణికిపోతూ బయటకు వచ్చిన బాధితురాలు వెంటనే ఆసుపత్రి యాజమాన్యానికి సమాచారం ఇచ్చింది. అయితే వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, ఆమె నేరుగా భద్రాచలం పట్టణ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించి నిందితుడు శివశంకర్ పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇలాంటి ఘోర సంఘటన ఆసుపత్రి ప్రాంగణంలో జరగడం పట్ల భద్రాచల ప్రజలు ఆగ్రహిస్తున్నారు. రోగులు ఆశ్రయంగా, దేవాలయంగా భావించే ఆసుపత్రులో ఇలాంటి పాపకార్యాలకు వేదిక కావడం సిగ్గుచేటు అని మండిపడుతున్నారు. గతంలో కూడా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసూతి వార్డులో పనిచేసే గుర్రం లాల్ ఖాన్ అనే వ్యక్తి అనేస్తీషియా ఇచ్చిన గర్భిణీ స్త్రీపై అనుచితంగా ప్రవర్తించిన ఘటన మరువక ముందే ఈ సంఘటన జరగడం మహిళా భద్రతపై ఆందోళన రేకెత్తిస్తుంది మహిళలు ఆసుపత్రులకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొనడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రాక్షస కృత్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అవకాశాలు సృష్టించడానికి రైతులు ముందుకు రావాలి

- అంతర్ పంటలతో ఆర్థికాభివృద్ధి
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**ములకలపల్లి, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి:** అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య, కనితి రాధా, కనితి పొట్టమ్మల, మొగరాలగుప్ప గ్రామంలో కీసర సుజాత పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి ప్రారంభించారు. గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం కొంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను, గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ , “ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలను ప్రయత్నించాలన్నారు. అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. ఆయిల్ పామ్ తోటల్లో మునగ, బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు. వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుంది అని అన్నారు. రైతు వేసే ప్రతి పంట కేవలం మీ కుటుంబానికే కాదు, గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుందన్నారు. కొత్త పంటలపై నమ్మకం పెట్టుకుని సాగు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉందని, రైతులు పండించే వెదురును బెండలపాడు బ్యాంబో క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చన్నారు. స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు అని అన్నారు. అనంతరం మూక మామిడి గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపిఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క, మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.